06ATP27_06ATP27.qxd 10-05-2025 PM 11:31 Page 1



## సైనికులు సురక్షితంగా ఉండి యుద్ధంలో దేశానికి విజయం చేకూరాలి

-పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీజేపీ ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులను అంతమొందించానికిగాను భారత దేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన యుద్ధం విజయవంతమై సైనికులందరూ సురక్షితంగా ఉండాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతమాత పేరుతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 144 కోట్ల మంది దేశ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాదినేని రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రమేష్, మహిళా విభాగం నాయకురాలు దర్గపాటి సౌభాగ్య, శ్రీరామ్, నాయకులు సిద్ధప్ప, గోపాల్, అంజనేయులు, నరసింహమూర్తి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుజల స్రవంతి యూనిట్‌లో కాయన్ వేయడానికి అంతరాయం

- 15 రోజులుగా ఇదే తంతు

అగళి, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని హుళ్కేర గ్రామంలో ప్రజలకు మంచి నీరు అందించే సుజల స్రవంతి యూనిట్‌లో కాయిన్ వేయడానికి వీలు లేకుండా మొరాయిస్తోంది. కాయిన్ వేసినా నీరు రావడం లేదు. ఐదు రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల మంచి నీరు రావాలి, కాయిన్ బాక్స్ దెబ్బతిని 15 రోజులు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అన్నారు. కాయిన్ బాక్స్ ఉంటే అక్కడ మనిషి ఉండాల్సిన అవసరం లేదు. ఈ 15 రోజులుగా అక్కడ మనిషుల ఉండి, మంచి నీళ్లు కావాల్సిన వారి నుంచి ఐదు రూపాయలు నగదు ఇప్పించుకుని నీళ్లు ఇస్తున్నారు. అదే సక్రమంగా కాయిన్ బాక్స్ పని చేస్తే ఎప్పుడైనా నీరు అవసరం ఉంటే రాత్రి 12 గంటలైనా నీరు తీసుకురావచ్చు, కాయిన్ బాక్సులో కాయిన్ వేస్తే నీళ్లు రావు, ఒక మనిషి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి నీళ్లు ఇస్తున్నారు. కాయిన్‌వేసే విధంగా సరి చేస్తే ఎప్పుడైనా నీరు పట్టించుకొని రావచ్చు. దానిని మరమ్మత్తులు చేయించుకూరావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాక్ సైనికులతో పోరాడి వీర మరణం పొందిన జవాన్‌కు అశ్రునివాళులు

- ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి మండల అధ్యక్షురాలు

అగళి, మే 10 ప్రభాతవార్త

పాకిస్తాన్ సైనికులతో పోరాడి వీర మరణం పొందిన ఇండియన్ ఆర్మీ జవాన్ మురళీనాయక్‌కు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల బిజెపి అధ్యక్షురాలు విక్టోరియా అశృనివాళులు అర్పించారు. పాకిస్తాన్ సైనికులతో విరోచితంగా పోరాడి అమరులై వీర మరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండకు చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ మురళీనాయక్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు అశృ నివాళులు అర్పించి శ్రద్దాంజలి ఘటించారు. అదే విధంగా మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించి స్థానిక శాసన సభ్యులు, టిటిడి సభ్యులు ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించాలని భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్‌కు భారతదేశంలోని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో స్వాగతం పలుకుతున్నారన్నారు. త్రివిధ దళాలు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావీ మద్దతుగా నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు, మహిళలు కూటమి ప్రభుత్వ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అగళి మండలం నుంచి మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, అగళి మండల బిజెపి అధ్యక్షురాలు విక్టోరియా పాల్గొన్నారు.

## ఆటోలో నుండి కింద పడి వ్యక్తి మృతి

బత్తలపల్లి మే 10 ప్రభాతవార్త



ప్రమాదంలో మృతి చెందిన సూర్యనారాయణ

ఆటోలో నుండి కింద పడి అదే ఆటో మీద వెళ్లడంతో ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందు తూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముదిగుబ్బ మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన బిల్లే సూర్యనారాయణ కుటుంబ సభ్యులు, అదే గ్రామానికి చెందిన తిరుపాల్ ఆటోలో కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం బయలుదేరి ధర్మవరం శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం తిలకించిన అనంతరం అక్కడనుండి గిద్దలూరు అక్కమ్మ జాతరకు వెళ్లాలని బయలుదేరి వెళుతున్నారు. ఆటో శివాలయం వద్దకు రాగానే ఆటో నడుపుతున్న తిరుపాల్ శివాలయం రోడ్డు మలుపు వద్ద అతివేగంగా నడుపుతూ ఆటో ను అదుపు చేయలేక పోవడంతో ఆటోలో నుండి కింద పడిన బిల్లే సూర్యనారాయణ పై ఆటో పోనివ్వగా అతనికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే సూర్యనారాయణను ఆర్‌డిటి ఆస్పత్రికి తరలించారు. ఆర్‌డిటి హాస్పిటల్లో చికిత్స పొందుతూ సూర్యనారాయణ మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ తిరుపాలుపై సూర్యనారాయణ భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సమీవుల్లా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వజ్రకరూరులో ఉచిత కంటివైద్య శిబిరం

వజ్రకరూరు మే 10 ప్రభాతవార్త



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

వండ్లకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గ్రామ సర్పంచి ఎహానాలిసా ఆధ్వర్యంలో శాంతిరం కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి 60 మందికి పైగా హాజరయ్యారు. వారిని పరిశీలించిన వైద్యులు 26 మందిని చికిత్స నిమిత్తం ఎంపిక చేశారు. ఎంపికైన వారిని శనివారం కర్నూలు లోని శాంతిరం హాస్పిటల్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో శాంతిరం కంటి హాస్పిటల్ వైద్య సిబ్బంది, సామాజిక కార్యకర్తలు మల్లికార్జున, బెంజిమెన్, సిహెచ్‌ఓ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం సుకన్య, ఆశావర్కర్ ఆనందలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

వ్యవసాయం గిట్టుబాటు కాక పెరిగిపోయిన అప్పులు

పొలానికి వెళ్లి అక్కడే పురుగుల మందు తాగిన దైన్యం

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఎర్రి స్వామి



రైతు ఎర్రిస్వామి (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన మస్తానప్ప గారి ఎర్రిస్వామి (56) అనే రైతు శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో అప్పుల భారం పెరిగిపోయి పొలానికి వెళ్లి పురుగుల మందు సేవించినట్లు కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... ఆమిద్యాల గ్రామానికి చెందిన రైతు మస్తానప్ప గారి ఎర్రి స్వామికు గ్రామంలో 2.5 ఎకరాలు సొంతభూమి ఉండగా మరో 2 ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నట్లు సమాచారం. తన సొంత భూమిలో మూడు బోర్లు వేయించినా నీరు పడకపోవడంతో లక్షలాది రూపాయలు అప్పులు చేసి మరి హంద్రీనీవా కాలువ నుండి పొలానికి పైప్లైన్లను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అయితే పంటలు సరిగ్గా పండగ పోవడంతో ప్రైవేట్ వ్యక్తుల నుండి తెచ్చిన అప్పులు పెరిగిపోయినట్లు చెబుతున్నారు. వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు దాదాపు 10 లక్షల వరకు ఉండడంతో వాటిని ఎలా తీర్చాలని నిత్యం మదనపడేవాడని సమాచారం. రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన ఎర్రి స్వామి తన పొలానికి సమీపంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం మృతదేహాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఎర్రమ్మ దాదాపు రెండు సంవత్సరాల క్రితం దీర్ఘకాలిక రోగంతో మృతి చెందింది. ఎర్రిస్వామికు కొడుకు ఓబులేసు, కుమార్తె లలితమ్మ ఉన్నారు. సమాచారం తెలియగానే సిఐ బి.మహానంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుత్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

గుత్తి, మే 10 ప్రభాతవార్త



ఎన్నికైన నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుత్తి తాలూకా నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం సాయంకాలం 5 గంటల కు ప్రశాంతంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఆద్వర్యంలో జరిగిన ఎన్నికలకు ఎన్నికల నిర్వాహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్యనిర్వాహకకార్యదర్శి కేసీ నాగరాజు ను నియమించడం జరిగింది. ఈఎన్నికలు స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో జరిగినాయి. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘము గుత్తి తాలూకా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా డాక్టర్ సిఎల్లప్ప, సెక్రటరీగా కెఆదినారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వి ఇమామ్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీగా ఎస్ చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా భి.లోకేష్, జి సురేష్ బాబు, కే టి వెంకట కృష్ణారావు, జె శివకుమారి, సతీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీలుగా ఎస్ రవికుమార్ రెడ్డి, ఆర్ సంజీవ రాయుడు, నిరీష, టి అబ్దుల్ మహారాజ్, వి రవికుమార్, రమేష్ బాబులను ఎన్నుకోవడం జరిగింది.

## జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు



అమర వీరునికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, మే 10 ప్రభాతవార్త


దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుడు జవాన్ మురళి నాయక్ కు గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థులు సంతాపం వ్యక్తం చేస్తూ ఘననివాళులర్పించారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఎండి రఘునాథ్ రెడ్డి, కరస్పాండెంట్ వి కే పద్మావతి, డైరెక్టర్ వాణి తదితరులు మాట్లాడుతూ జవాన్ మురళి నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడు మరువదని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు ప్రకటించారు. దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాట పటిమ ప్రదర్శించి ఆయన వీరమరణం పొంది దేశానికే ఆదర్శప్రాయునిగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్ భాష, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 12 నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

మొత్తం58 సెంటర్లు ఏర్పాటు

ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా పరీక్షల నిర్వహణ

కొత్తచెరువు మే 10 ప్రభాతవార్త.



ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఐఈఓ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి మే 12 వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నావని డి ఐ ఈ ఓ సయ్యద్ మోలా తెలిపారు . ఈ సందర్భంగా కొత్తచెరువు శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల లోశనివారం ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై జిల్లాలోనిఅన్ని సెంటర్ల చీఫ్ సూపర్ ఇండియన్స్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కస్టోడియాన్స్ మరియు స్క్వాడ్‌మెంబర్లతో సమావేశం నిర్వహిం చారు పరీక్ష నిర్వహణపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది పరీక్షలు ఉదయం,మధ్యాహ్నం రెండుపూటలా పరీక్షలు నిర్వహించబడును. ఉదయం 36 సెంటర్‌ల యందు, మధ్యాహ్నం 22 సెంటర్ల యందు పరీక్షలు నిర్వహించబడతాయి. సీసీకెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయి పరీక్ష నిర్వహణ ఆన్లైన్ స్ట్రీమింగ్ జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయిలో పరిశీలించబడుతుంది. పరీక్షల నిర్వహణలో భాగంగా 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 4 సిటింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ మెంబర్లు గా రామరాజు, చెన్నకేశవ ప్రసాద్ శ్రీనివాసులు నియమించబడ్డారు.. పరీక్ష కేంద్రాల యందు విద్యార్థులకు అన్ని మౌనిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఉదయం పూట పరీక్షలు ఉదయం 9 గంటలకు మరియు మధ్యాహ్నం పూట పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం పూట ప్రథమ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నము ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు జరుగును. పరీక్ష సమయానికి అరగంట ముందు హాజరు కావాలన్నారు.

## వీర జవాన్‌కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర టౌన్ మే 10 ప్రభాతవార్త,

ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ సైనికులతో విరోచితంగా పోరాడి అమరులై వీర మరణం పొందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం .మురళి నాయక్ కు మద్దతుగా శనివారం ర్యాలీ నిర్వహించారు. శనివారం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నుండి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు,మెప్మా రిసోర్స్ పర్సన్లు, అధికారులు, కూటమి నాయకులు ప్రజలతో కలిసి పట్టణంలో పాకిస్తాన్ ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి జై భారత్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి . సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అణచివేసే దిశగా భారత ప్రభుత్వం భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ కు ప్రతి ఒక్కరు పార్టీలకు కుల మతాలకు అతీతంగా త్రివిధ దళాలకు మద్దతుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, జిల్లా ఎస్సీ సెల్ మంజునాథ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మద్దన కుంటప్ప, కౌన్సిలర్లు నరసింహ రాజు, ఉమాశంకర్, శ్రీనివాస్, నాగేంద్ర, విక్రమ్, దాసప్ప ,బలరాం, శ్రీనివాసులు, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్, హనుమంతు, మేఘన రమేష్, సీనప్ప,తెలుగు యువత తిమ్మరాజు, మార్కెట్ బాబు, మంజు, రవి,జనసేన, బిజెపి టిడిపి నాయకులు ,పాల్గొన్నారు.

## అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా

గుంతకల్లు,మే 10, ప్రభాతవార్త



ఖత్నా కార్యక్రమంలో పాల్గొన్న బాలురు

అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ముస్లిం బాలుర కు ఉచిత ఖత్నా (ఒడుగులు) కార్యక్రమం నిర్వహించారు.స్థానిక కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది బాలుర కు వైద్యులు ఫిరోజ్ ఖత్నాలు చేశారు.ఈ సందర్భంగా వారికి లుంగీలు,పౌష్టికాహార కిట్లు,సరిపడా మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ప్రతి ఏడాది అంజుమన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు.కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సయ్యద్ జాఫర్,గౌరవ అధ్యక్షులు రహిమాన్,సభ్యులు షేక్ వలి భాషా,ఆర్డిజి భాష,గుజరి రఫీ,గోర నూర్ భాషా,అఫ్రోజ్,ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత పేరు మీద ప్రత్యేక పూజలు

గుంతకల్లు,మే 10, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భరత మాత పేరు మీద అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్ తెలిపారు. ఉగ్రవాదుల దాడికి ప్రతిస్పందనగా భారతప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌సింధూర్ విజయవంతం కావాలని,భారత సైనికులతోపాటు,140కోట్ల ప్రజలు క్షేమంగా ఉండాలని, ప్రధాని నరేంద్ర మోడీ కి భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు.ప్రధానంగా వీర మరణం పొందిన సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించామన్నారు.కార్యక్రమంలో నాయకులు కొలిమి శేఖన్న, పురంధర్,దాసరి శ్రీనివాసులు,సురేష్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోండి.

కొత్త చెరువు మే 10, ప్రభాతవార్త:

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పరీక్షల కు ఆన్లైన్ లో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక అధికారిణి. నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ ఎలిజి బిలిటీ టెస్ట్ లో అర్హత సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా వాసులు మాత్రమే ఉచిత ఆన్లైన్ శిక్షణకు అర్హులన్నారు. వెనుకబడిన తరగతులు, ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు తో పాటు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ మార్కుల జాబితాలు జతపరచాలని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేవారు టెట్ మార్కుల జాబితా, నేటివిటీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు ఈనెల 15 లోపు శ్రీ సత్య సాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక కార్యాలయములో దరఖాస్తు పత్రాలను అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబర్ కు ఫోన్9440807750 ద్వారా గాని, కొత్తచెరువు బీసీ హాస్టల్ సమయములో సంప్రదించాలని బిసి వెల్ఫేర్ ఆఫీసర్ తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆహ్వానించిన ఆలయ ఈవో

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెన్నహోబిలంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డిను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలు ఈనెల20వ తేదీ వరకు జరుగుతాయని 15వ తేదీన గరుడ వాహనోత్సవం, శ్రీవారి కల్యాణోత్సవం,17వ తేదీన బ్రహ్మరథోత్సవం జరుగుతుందని ఎమ్మెల్సీ కు ఆయన వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లపై ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ఆరా తీశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగి నఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. వేసవి కాలం కావడంతో ఎండలు విపరీతంగా ఉన్నాయని దానికి అనుగుణంగా భక్తులకు త్రాగునీటి సౌకర్యం, వసతి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.



ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డిను సన్మానించి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందిస్తున్న దృశ్యం

## కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక భరోసా...!

8మందికి 1.93రూ.ల చెక్కులపంపిణీ...!

ధర్మవరం, మే 10(ప్రభాతవార్త)



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న పరిటాలశ్రీరామ్

అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్న కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలోశనివారం 8మందికి రూ.1.93 లక్ష విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాలశ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చుచేస్తోం దన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ఆరోగ్యశ్రీ బిల్లులను కూడా చం ద్రబాబునాయుడు నాయకత్వంలో చెల్లించిందన్నారు. ఇటు ఆరోగయశ్రీ వర్తించక ప్రైవేటు ఆస్పత్రిల్లో ఆపరేషన్లు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు.

## భారత్ ఆర్మీకి సంఘీభావం తెలుపుతూ వీర జవాన్ మురళి నాయక్ ఘననివాళులు

పలు రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు పట్టణ ప్రజలు భారీ ర్యాలీలు దేవాలయాలలో పూజలు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వ విందు పరిషత్ సభ్యులు పట్టణవాసులు

పెనుకొండ మే 10 ప్రభాతవార్త

పాకిస్తాన్ భారత్‌ల మధ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో పట్టణంలో శనివారం ఒకవైపు భారత ఆర్మీకి సంఘీభావం తెలుపుతూ, మరోవైపు యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు అశ్రునివాళి అర్పిస్తూ భారీ ర్యాలీలు కొవ్వొత్తుల ప్రదర్శన దేవాలయాలలో



పట్టణంలో వీరజవాన్ మురళినాయక్ నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

పూజలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఉదయం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఊరు వాకిలి ఆంజనేయ స్వామి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు తదనంతరం వీర జవాన్ మురళి నాయక్ ఫోటోలు పట్టణంలో ఊరేగిస్తూ అంబేద్కర్ సర్కిల్ చేరుకొని ఘనంగా నివాళులు అర్పించారు అదేవిధంగా భారత్ ఆర్మీకి సంఘీభావం తెలుపుతూ పాకిస్తాన్ ముర్దాబాద్ భారత జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు తదనంతరం పట్టణంలో సాయంత్రం విశ్వహిందూ పరిషత్ తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని కాశీ విశ్వేశ్వర దేవాలయం నుండి తెలుగు తల్లి, శ్రీకృష్ణదేవరాయలు, మహాత్మా గాంధీ అంబేద్కర్ సర్కిల్ గుండా పెద్ద ఎత్తున భారత్ ఆర్మీకి సంఘీభావం తెలుపుతూ ఈరోజు మురళి నాయక్ నివాళులర్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున ఇండియా జెండాలు ప్రదర్శించారు పాకిస్తాన్ డౌన్ డౌన్ ఇండియా జిందాబాద్ ఉగ్రవాదం నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు తెలుగు తల్లి విగ్రహం వద్ద సభ ఏర్పాటు చేసి మురళి మురళి నాయక్ నివాళులర్పించారు కార్యక్రమాలలో బిజెపి నాయకులు యనమల రామకృష్ణ విశ్వహిందూ పరిషత్ సభ్యులు వేదవ్యాస్ బిజెపి నాయకులు రామాంజనేయులు ముత్యాలమ్మ రవి హనుమంతులు పాల్గొన్నారు

## వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి సిపిఎం నాయకులు ప్రగాఢ సానుభూతి

ధర్మవరం రూరల్ మే 10 ప్రభాతవార్త



మురళి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

భారత్ పాకిస్తాన్ ల మధ్య కాశ్మీర్లో జరిగిన దాడుల్లో మరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, మారుతీలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన దాడులలో ప్రతిఘటనగా పాకిస్తాన్ నిర్వహించిన పోరాటంలో అతి చిన్న వయసులోనే మురళి నాయక్ మరణం బాధాకరణమని ఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఇటువంటి వీర జవాన్లకు అన్ని రకాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ హెచ్ భాష, జె.వి రమణ, టి అయుబ్ ఖాన్ ,ఎన్. నాగార్జున, వి వెంకటస్వామి, రవి పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం..!

ధర్మవరం, మే 10(ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణసంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సరోజమ్మ కళా బృందం వీధినాటిక ద్వారా హెచ్ఐవీ,ఎలు ఎడ్స్పై ప్రభుత్వాస్పత్రి సమీపంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎఎలా జాగ్రత్తలు తీసుకోవాలి తదితర వాటిపై వీధి నాటికద్వారా ప్రజలకు వివరించారు. హెచ్ఐవీ, ఎయిడ్స వ్యాదిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలాగ సమాజంలో కలసి జీవించాలని తదితర వాటికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారి నజీర్, ఐసీటీసీ కౌన్సెలర్ వనమాల, ల్యాబ్ టెక్నీషియన్ బార్గవి, శక్తిమైత్రి మహిళా సంఘం ప్రాజెక్టు మేనేజర్ నవీన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రి సమీపంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పై కళాజాత నిర్వహిస్తున్న కళాకారుల బృందం

05ATP10_05ATP10.qxd 10-05-2025 PM 11:38 Page 1



## వీరజవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

భారతదేశం కోసం ఇండియన్ ఆర్మీలో పనిచేస్తూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కు శనివారం సీపీఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి టి రంగయ్య ఆధ్వర్యంలో వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం టి రంగయ్య, సిపిఐ నాయకులు వీటి రామాంజనేయులు, ఎ.నాగ రంగయ్య మాట్లాడుతూ పాకిస్తాన్ భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీర మరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తాండాకు చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వీర సైనికుడు మురళి నాయక్ కు మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తూ జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఏ.నారాయణరెడ్డి, సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, చిన్ని కృష్ణుడు యాదవ్, చిన్న కుల్లాయప్ప, రామాంజి, లోకనాథ్, సురేష్, ఓబులేసు, అశోకు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాడిపత్రి పట్టణములోని శ్రీ పంచముఖఆంజనేయ స్వామి దేవాలయం లో శనివారం స్థానిక బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాకిస్తాన్ పై భారత్ చేస్తున్న యుద్ధం లో భారత జవాన్లకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా వారికి ఆత్మస్థైర్యం మరియు యుద్ధంలో భారతదేశంకు విజయం కలగాలని,దేశ ప్రజల క్షేమం కోరుతూ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు, ప్రజలు, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ అంకాల్ రెడ్డి, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు సింగేరి లక్ష్మీనారాయణ, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శేషఫణి, అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం సెల్ కన్వీనర్ కన్వీనర్ చెన్న రంగనాయకులు, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు కృష్ణమోహన్,జిల్లా కార్యవర్గ సభ్యుడు సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవితేజ, ఉపాధ్యక్షుడు ఓబిరెడ్డి, అమరవాణి, విజయలక్ష్మి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు విజయం కలగాలని పూజలు



శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

పాకిస్తాన్ పై భారత్ చేస్తున్న యుద్ధం లో భారత జవాన్లకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, యుద్ధం లో భారత్ విజయం సాధించాలని,దేశ ప్రజల క్షేమం కోరుతూ పెద్ద పప్పూరు మండల బిజెపి శాఖ అద్వర్యలో శ్రీ అశ్వత్థ నారాయణ స్వామికి, శ్రీ చక్ర భీమలింగేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిపించారు. . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్,బిజెపి చేనేత విభాగం జిల్లా కన్వీనర్ పరిశే నారాయణ స్వామి,రజక కార్పొరేషన్ డైరెక్టర్,పెద్దపప్పూరు ఇంచార్జి రామాంజనేయులు, పెద్దపప్పూరు చేనేత కన్వీనర్ చింతా ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శివయ్య, లోక సంస్థ మానవ హక్కుల రాయలసీమ కన్వీనర్ నీలూరి రుషింగప్ప, సుబ్రమణ్యం, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న నయూమ్‌కు సన్మానం



హజ్ యాత్రకు వెళుతున్న నయూమ్ ను సన్మానిస్తున్న నబీరసూల్

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన జి.నాగ పీరయ్య (జి.నయూమ్, పద్మ వాణి హై స్కూల్) శనివారం హాజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఆయనను సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నూర్ భాషా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగినది. ఆయన హజ్ యాత్ర వెళ్లి అక్కడ అల్లా దువా అందరికీ ఉండాలని అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ సంతోషంగా తిరిగి రావాలని మనసారా కోరుకుంటున్నట్లు కోటేగంటి నబి రసూల్, గౌరవ అధ్యక్షులు సంఘం ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులు డీకే హుస్సేన్ పీరా, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు), హుస్సేన్ పీరా (ఆటో), ఫక్రుద్దీన్ (బొందల దీన్నే), రంగారెడ్డి, రహీం, ఖలీల్ సాబ్ మైనార్టీ నాయకులు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం సలహాదారులు ఆకాంక్షించారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ను కలిసిన స్థానిక నాయకులు

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ను శనివారం స్థానిక నాయకులు తాడిపత్రి రైల్వే స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని, గడ్డం తాండ, పంచాయతీలోని కళింగ తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించడానికి విజయవాడ నుండి వస్తున్న సందర్భంలో తాడిపత్రి రైల్వే స్టేషన్ లో తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నాగేంద్ర, సీనా, ఆర్ కె యాదవ్ లు ఆయనకు స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా కలిశారు.



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో స్థానిక నాయకులు

## రూపాయి డాక్టర్ చామల సేవలకు దక్కిన గౌరవం

### తెలంగాణ ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న రూపాయి డాక్టర్




అవార్డు అందుకుంటున్న డాక్టర్ అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

మధుమేహ వ్యాధి పై అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పూర్తి చేసిన తాడిపత్రికి చెందిన వైద్యులు రూపాయి డాక్టర్ గా ప్రసిద్ధి చెందిన చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. రాజ్ న్యూస్ గ్రూప్ ఆఫ్ చానల్స్ విస్తరణలో భాగంగా విస్సా హెల్త్ ఛానల్ ఎక్స్పో సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి దానసారి సీతక్క, తెలంగాణ సాంకేతిక సమాచార శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల చేతుల మీదుగా రాజ్ న్యూస్ గ్రూప్ ఛానల్ చైర్మన్ లక్ష్మీ రావు ఈ అవార్డు అందజేశారు. అనిల్ కుమార్ రెడ్డి గ్రామస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు, రూపాయికే అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను అందించడానికి గుర్తించి ఈ అవార్డును అందజేయడం గమనార్హం. డాక్టర్ చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి(రూపాయి డాక్టర్) , 2001లోగాంధీ వైద్య కళాశాల లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు.2009 ఇంగ్లాండ్ లోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో జనరల్ మెడిసిన్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం మారుతున్న జీవనశైలి, కాలక్రమంలో మానవాళికి సంక్రమిస్తున్న దీర్ఘకాలిక వ్యాధులు వంటి అంశాలపై లండన్ లో ఆరు సంవత్సరాలు అధ్యయనం చేశారు.2014లో లీ షెస్టర్ విశ్వవిద్యాలయం నుండి మదు మేహ వ్యాధి నిపుణులు గా అదనపు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. దాదాపు 15 సంవత్సరాలు లండన్ లో వైద్య సేవల అందించడం ద్వారా మెరుగైన వైద్యం అందించిన వైద్యులు గా గుర్తింపు పొందారు. భారతదేశంలో రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగుతుండడంతో స్వదేశంలో సేవలందించాలన్న సంకల్పంతో భారతదేశానికి తిరిగి వచ్చారు. అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రాంతంలో ని మధుమేహ వ్యాధిగ్రస్తులకు కేవలం రూపాయితోనే అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తూ రూపాయి డాక్టర్గా మంచి గుర్తింపు పొందారు.

## ప్రశాంతంగా తాడిపత్రి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు



ఎన్నికైన నూతన కమిటీ

తాడిపత్రిటౌన్, మే 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాడిపత్రి తాలూకా లో ఆ సంఘ ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కేసీ నాగరాజులను నియమించారు. ఈ ఎన్నికలు తాడిపత్రి లోని స్థానిక రైతు సేవా కేంద్రం, తిప్పారెడ్డిపల్లి, కర్నూలు వెంచర్ లో జరిగినాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘము తాడిపత్రి తాలూకా సంఘం అధ్యక్షులుగా హర్షవర్ధన్, సెక్రటరీగా డి.వెంకట కృష్ణయ్య, అసోసియేట్ అధ్యక్షునిగా వి.కృష్ణ మోహన్ బాబు, ట్రెజరర్ గా రాంగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్ హరికృష్ణ, శర్మాస్ వలి,డి.ఉమాదేవి, ఓ.హైమావతి, బి.బాబు, బి.సాయి అరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీలుగా ఓ.రంగ ప్రసాద్, డి రవీంద్రబాబు, ఎస్ కదిరప్పలను ఎన్నుకున్నారు.

## జోహార్ మురళీనాయక్



నివాళులు అర్పిస్తున్న టిడిపీ నాయకులు

ఓబుళదేవరచెరువు, మే 10, ప్రభాతవార్త

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో వీర మరణం పొంది అమరుడైన వీర జవాన్ మురళీనాయక్‌కు మండల పరిధిలోని కొండకమర్లలో టిడిపి నాయకులు నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం బస్టాండ్ కూడలిలో జవాన్ మురళీ నాయక్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జవాన్ మురళీనాయక్ శత్రువులతో పోరాడి వీర మరణం పొందాడన్నారు. భారత మాత ఒడిలోకి చేరిపోయాడని జోహార్ మురళీనాయక్ అంటూ నినదించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్‌ను దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా మురళీనాయక్ ఉండిపోతాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, ఇడగుట్ట ఆంజనేయులు, కేశవ, శ్రీనివాసులు, షమూన్, వినోద్‌కుమార్ నాయుడు, ఇర్షాద్, బాబ్జాన్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

### మెగా డీఎస్సీ ఆన్‌లైన్ ఉచిత కోచింగ్‌కు

## 15లోపు దరఖాస్తు చేసుకోండి

నంబులపూలకుంట, మే 10 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఈ నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతులసంక్షేమ, సాధికార అధికారిని నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్‌లో అర్హత సాధజంచిన శ్రీ సత్యసాయి జిల్లా వాసులు మాత్రమే ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు అర్హులన్నారు. వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెగా డీఎస్సీ ఆన్‌లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేవారు టెట్ మార్కుల జాబితా, నేటివిటీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు ఈ నెల 15లోపు శ్రీ సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9392141545 నెంబర్ ద్వారా గాని, నేరుగా కాని కార్యాలయం సమయంలో సంప్రదించాలని నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

యాడికి,మే 10 ప్రభాతవార్త

మండల కేంద్రం అమీనా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారి చే పాత పోలీస్ స్టేషన్ సమీపం అమీనా ఆప్టికల్స్ లో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 60 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 18 మంది ఆపరేషన్లకు ఎంపిక అయ్యారు. వీరికి ఉచిత బస్సు, భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## హేమారెడ్డి మల్లమ్మ ఆదర్శతత్వాలను పాటిద్దాం

### - బళ్లారిలో హేమారెడ్డి మల్లమ్మ జయంతి ఆచరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్





హేమారెడ్డి మల్లమ్మ జయంతి ఆచరణ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, హాజరైన రెడ్డి సమాజం ప్రజలు

బళ్లారి, మే10, ప్రభాతవార్త;

హేమారెడ్డి మల్లమ్మ సాక్షాత్తు శ్రీశైలం మల్లికార్జునస్వామి అనుగ్రహం పొందిన మహాతపస్విని సంస్థ రెడ్డి కులం ప్రజలకు ఆరాధ్య దైవంగా అవతరించిన ఆమె దుష్ట శిక్షణ, ధర్మ రక్షణకు పాటుపడ్డారని ఆమె అనుసరించిన విలువలు, తత్వాలను ఆదర్శంగా తీసుకుని ముందు తరాలకు అన్వయించేలా చేద్దామని ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని బసవభవన్ వేదికలో శనివారం జరిగిన శివశరణి మహాసాధ్వి హేమారెడ్డి మల్లమ్మ జయంతి కార్యక్రమాన్ని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించడం ద్వారా ప్రారంభించి మాట్లాడారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని తన ఆరాధ్య దైవంగా స్వీకరించి అనుగ్రహం పొందిన మహాసాధ్వి మల్లమ్మ యోగివేమన మహా యోగిగా మారేందుకు ప్రేరణగా నిలిచారని చెప్పారు. వీరశైవ లింగాయత రెడ్డి సమాజం అధ్యక్షుడు డా.ఎస్.జె.వి.మహిపాల్ మాట్లాడుతూ హేమారెడ్డి మల్లమ్మ మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప మహిళ అని, భక్తి ద్వారా భగవంతుడి కృపకు ఎలా పాత్రులు కావాలో చేసి చూపారన్నారు. నేటికీ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం పుణ్యక్షేత్రంలో హేమారెడ్డి మల్లమ్మ కన్నీరు పెట్టిన స్థలం ఉన్నదని, అక్కడ ఆమె దేవాలయాన్ని భక్తులు సందర్శించి పూజలు చేస్తారని చెప్పారు. కొట్టూరుస్వామి ఉపాధ్యాయుల శిక్షణ మహావిద్యాలయం విశ్రాంత అధ్యాపకురాలు సుశీలసిరూరు విశేష ప్రసంగంలో మాట్లాడుతూ 15వ శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన హేమారెడ్డి మల్లమ్మ తన భక్తి ద్వారా దేవుడిని ప్రసన్న చేసుకోగలిగారని, ఎన్ని ఆటంకాలు వచ్చినా, అవాంతరాలు తలెత్తినా తాను అనుకున్నది సాధించేంతవరకు పట్టువీడలేదని, దీని ద్వారా ప్రజలకు మనం కూడా మన లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయడం హేమారెడ్డి మల్లమ్మ ద్వారా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక, ధార్మిక చింతనలో సాధన కనబరిచిన హేమారెడ్డి మల్లమ్మ స్త్రీ కులానికి ఒక ఆదర్శమని, ఆమె మహిమలు, భక్తి గురించిన అనేక కథనాలు కూడా ఉన్నాయని, శ్రీశైలం దక్షిణ దిక్కులో వెల్లటూరు వద్ద రామాపురం గ్రామంలో సుసంస్కృత ఇంటితనం గల రామరెడ్డి, గౌరమ్మ దంపతులకు కుమార్తెగా జన్మించింది. చిన్ననాటి నుంచి శివభక్తితో మల్లమ్మ ఉన్నదని, తన 16వ యేట సిద్ధాపుర సంస్థానం మహారాజు హేమారెడ్డి మూడో కుమారుడు బరమరెడ్డిని వివాహం చేసుకున్నారని తెలిపారు. అనంతరం సాంసారిక జీవనం తెగించి శివుడిని ప్రార్థిస్తూ ఆధ్యాత్మికబాట పట్టిందని చెప్పారు. ఈ సందర్భంలో కన్నడ-సంస్కృతిశాఖ ఏడీ నాగరాజ్, కార్పొరేటర్ సురేఖమల్లన్నగౌడ, ఎ.సి.ప్రమోద్, సమాజం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దీనికి ముందు హేమారెడ్డి మల్లమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ ప్రదర్శనను మేయర్ ముల్లంగి నందీష్ పుష్పాంజలి సమర్పించడం ద్వారా ఊరేగింపు ప్రారంభించారు. వివిధ సాంస్కృతిక కళాబృందాల మేళతాళాలతో ప్రదర్శన జరిగింది.

## గాలి జనార్ధన్‌రెడ్డికి హైకోర్టులో బెయిల్ లభించాలని దర్గాలో ప్రార్థనలు



గాలి జనార్ధన్‌రెడ్డికి హైకోర్టు నుంచి బెయిల్ రావాలని కోరుతూ దర్గాలో విశేష పూజలు చేస్తున్న అభిమానులు

బళ్లారి, మే10, ప్రభాతవార్త;

అక్రమ మైనింగ్ కేసులో నిందితుడిగా ఉన్న గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డికి హైదారాబాద్ సీబీఐకోర్టు ఏడుసంవత్సరాల జైలుశిక్ష విధించడంతో ఇప్పుడు ఎహకోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వాలని నగరంలోని ప్రముఖ దర్గాగా ఉన్న ముక్దుంజాని బాబా దర్గాలో అభిమానులు, అనుచరులు, ముస్లీం నాయకులు విశేష పూజలు చేశారు. మున్నాభాయ్, ఖాదీర్‌ల నేతృత్వంలో దర్గాలోని సమాధిపై నూతన కంబళిని కప్పి విశేష ప్రార్థన చేశారు. ఈ సందర్భంలో అల్పసంఖ్యాకుల సమాజం నాయకులు రఫిక్, మునీర్, హుండేకార్ రాజేష్, మక్బుల్, నూర్, ఇమ్రాన్, ఆలీ, మారేష్, వలి, గాదిలింగ, వి.కుమార్ తదితర వివిధ సమాజాల నాయకులు పాల్గొన్నారు.

## బహుళ ప్రయోజన గోదామును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్ మే 10 ప్రభాతవార్త

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో బహుళ ప్రయోజన గోదామును శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడింది. ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ, ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుంది. రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన వేదికగా మారుతుంది అని తెలిపారు. అంతేకాకుండా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా రైతుల సాధికారతకు, రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో, అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గోదామును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## కార్మిక సంఘాల ఉమ్మడి సమితిచే కార్మికుల సమావేశం




కార్మిక సంఘాల సమావేశంలో ప్రసంగిస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు జె.సత్యబాబు

బళ్లారి, మే10, ప్రభాతవార్త;

నగరంలోని గాంధీభవన్‌లో జేసీటీయూ నేతృత్వంలో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకుడు జె.సత్యబాబు మాట్లాడుతూ పెట్టుబడిదారుల, బహుళజాతి కంపెనీల యజమానుల చెప్పుచేతల్లో ఉన్న బీజేపీ నేతృత్వపు కేంద్ర ప్రభుత్వంపు సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవనంపై నిరంతరం ఫాసిస్టు దాడులను చేస్తున్న నేపథ్యంలో కార్మికులు ఈ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. కార్పొరేటర్ల హితరక్షణకు అనుకూలంగా ఉండి వారికి అన్నివిధాలుగా మేలు చేస్తున్న కేంద్రం శ్రామికులపై ఒకింత జాలి కూడా లేదని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను జారీలోకి తెచ్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదన్నారు. కార్మిక కోడ్‌లు అమలులోకి వస్తే కార్మికులపరంగా ఉన్న హక్కుల్ని కార్మికులు కోల్పోవాల్సి వస్తుందని ఆరోపించారు. అస్థిత్వంలోని ఉద్యగాలకు కోత పెట్టి రెగ్యులర్ ఉద్యోగాలను శాశ్వతంగా రద్దు చేయడం జరుగుతుంది. సోర్సింగ్, ఔట్‌సోర్సింగ్ నూతనంగా జారీలోకి వచ్చిన నిర్ణీత వ్యవధి ఉద్యోగంలాంటివి కేంద్ర ప్రభుత్వం ఆచరణలోకి తెస్తున్నదని, కార్మికుల సంఖ్యను తగ్గించేందుకు ఇటువంటి చర్యలకు కేంద్రం పాల్పడుతున్నదని, దీనిపై కార్మికలోకం రణరంగానికి సిద్ధమవుతున్నదన్నారు. కార్మికులు పనిచేసే సమయం, సామాజికభద్రత తదితర డిమాండ్ల సాధనకై కార్మిక సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి కార్మికుల పరంగా ఉండి, కార్మికుల హక్కుల సాధనకు పోరాటం తీవ్రతరం చేసేందుకు రంగంలోకి దిగినట్లు చెప్పారు. భారతీయ రైల్వే, రోడ్డు రవాణా, వాయు మార్గం, బొగ్గు, మైనింగ్ గనులు, బందరులు, రక్షణ, విద్యుత్, ఉక్కు, పెట్రోలియం, టెలిఫోన్, బ్యాంకులు, పోస్టాఫీసు తదితర బీమా రంగాల్లో ఉన్న కార్మికుల రక్షణకుగానూ సార్వత్రిక సమ్మెను ఈనెల 20న చేపడుతున్నట్లు సత్యబాబు చెప్పారు. వేదికపై వివిధ కార్మిక సంఘాల నాయకులైన చెన్నబసవ, ఆదిమూర్తి, ఆర్.సోమశేఖర్‌గౌడ, డా.ప్రమోద్, ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు సూర్యనారాయణ, సీనియర్ కార్మిక నాయకుడు టి.జి.విఠల్, ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా సంఘం నాయకులు రిజ్వాన్, కేఎస్ ఆర్టీసీ యూనియన్‌కు చెందిన చెన్నప్ప, గ్రామీణ బ్యాంకు నౌకర్ల సంఘం నాయకులు మదుకుంటే, మల్లికార్జున్, వేణుగోపాల్‌శెట్టి, మహంతయ్య తదితర వందలాది మంది పాల్గొన్నారు.

## .ఇసుక మేటలు మీద పడి రైతు మృతి

ఓబుళదేవరచెరువు, మే 10, ప్రభాతవార్త



జెరిపిటి లక్ష్మినారాయణ (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో జెరిపిటి లక్ష్మినారాయణ(65) అనే రైతుపై ఇసుక మేటలు మీద పడి శనివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు లక్ష్మీనారాయణ గ్రామ శివారులోని ఏటి వద్దకు ఇసుక కోసం వెళ్లాడన్నారు. ఈ క్రమంలో ఇసుక మేటలు మీదపడ్డాయన్నారు. హుటా హుటిన వెళ్లి ఇసుక పెల్లలు తొలగించి ఒ ద్విచక్ర వాహనంలో గాయపడ్డ లక్ష్మినారాయణను కదిరి ఆసుపత్రికి తరలించామన్నారు. కాగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. ఒ షెడ్డు నిర్మాణం కోసం ఇసుక కోసం యేట్లోకి వెళ్లి మృత్యువాత పడ్డాడన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర ఇతర టిడిపి నాయకులు మృతుని కటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రటించినట్లు వారు తెలియచేశారు.

## అగాపే ఆశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ

యాడికి 10 మే (ప్రభాతవార్త )

మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీ అగాపే ఆశ్రమం నందు శనివారం పోతు కంటి సుబ్బరాయుడు, దాసరి గోపాల్ నిత్యావసర సరుగులు పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

